అమృతాంజనివారి
తామరమందు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 44

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

అమృతాంజనము
పొప్పులకు
దివ్యౌషధము
అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7.

శనివారం 16-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 న॥ పై॥

ఖర్చులు గమనించి ధరలు నిర్ణయిస్తేనే పంటల అభివృద్ధి

తెలంగాణా గరిష్ట కమతం రు 3600 కన్నా పెంచరాదు

కాంగ్రెసు అధ్యక్షురాలికి తొమ్మిదిమంది పార్లమెంటు సభ్యుల విజ్ఞాపన

హైదరాబాదు, మే 15: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల గరిష్ట పరిమితిబిల్లును సంస్కరించగలైనా సంస్కరించాలి లేదా దానినుండి తెలంగాణాను మినహాయించాలి అని కోరుతూ తొమ్మిదిమంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీకి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఈ తొమ్మిది మందిలో స్వామి రామానంద తీర్థ, శ్రీ వినాయకరావు, శ్రీ హనుమంతరావు, శ్రీమతి పంగం లక్ష్మీబాయి వున్నారు.

"కొత్త బిల్లులో గరిష్ట పరిమితి నిర్ణయమునకు ఆదాయ ప్రాతిపదికను రు. 3600 లనుండి రు 5400 లకు పెంచ దలచారు. మందభైళ్ళను కూడా లెక్కవేసుకుంటే అది రు7200ల వరకు అవుతుంది. రు 3600 ల పరిమితికి సరిపెట్టుకొనుటకు తెలంగాణాలో ఎంతో సంక్షోభం, పోరాటం జరిగింది. భూమి శాసనములద్వారా గౌరవం కోసం భూమిని వుంచుకోవాలనే మన స్వత్వం తెలంగాణాలో నశించింది. కొత్తబిల్లువలన తెలంగాణా ప్రజలలో ఎవర్గానికీ లాభంలేదు. భూస్వాములకు కూడా ప్రయోజనంలేదు. శాసన సమన్వయం పేరుతో తెలంగాణాలోగందరగోళం ఏర్పడకూడదు" అని విజ్ఞప్తిలో చెప్పారు.

మాస్కో, మే 14: భారత ఉక్కు, గనులు, ఇంధనాలశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నాయకత్వాన బయలుదేరిన భారతి ఆర్థిక రాయబారబృందం నేడిక్కడికి చేరుకొన్నారని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

అంతరిక్షయానానికి సిద్ధంగా 2 వేల మంది రష్యన్ వలంటీర్లు

డర్బీ (ఇంగ్లండ్), మే 14: అంతరిక్ష నౌకను నడిపించటానికి 2 వేల మంది స్వచ్ఛంద సేవకులు సోవియట్ యూనియన్‌లో సిద్ధంగా ఉన్నారనీ అయినా ఒక "యాంత్రిక వేధి" (మెకానికల్ ఎక్స్టెన్షర్) ని, చంద్రగోళంలో ప్రప్రథమంగా దింపుతామనీ, లండన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ ఒలెగ్ పపానోవ్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు. ఇందులో టెలివిజన్ కెమేరా ఒకటి అమర్చబడి ఉంటుందన్నారు.

రష్యా యికముందు గూడా స్పుత్నిక్‌లను ప్రయోగిస్తుందంటూ, ముందు ముందు ప్రయోగించే వాటిలో బ్రిటిష్ పనిముట్లు ఉండవచ్చునని యిక్కడి బ్రిటిష్ గ్రహాంతరయాన సంఘ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ పపానోవ్ తెలియజేశారు.

శాస్త్రజ్ఞుల సద్భావ సహకారలతో యీ పని సాధ్యం కాగలదనే అనుకొంటున్నామన్నారు.

శ్రీతిమ్మారెడ్డి స్పష్టీకరణ: ధాన్యం బదులు ఎరువులు దిగుమతిచేయాలని సూచన

వ్యవసాయోద్యోగులకు వ్యవసాయం సంగతి బొత్తిగా తెలియదని మంత్రి విమర్శ

హైదరాబాదు, మే 15: పంటలకు ధరలు నిర్ణయించేముందు ఉత్పత్తి ఖర్చులు లెఖ్ఖలోకి తీసుకోవాలనీ, న్యాయమైన ధరలు నిర్ణయిస్తే వ్యవసాయశాఖ ప్రమేయం లేకుండానే అధికోత్పత్తి జరుగుతుందనీ, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు చెప్పారు.

జాతీయ వ్యవసాయ సమాచార గోష్ఠిని ప్రారంభిస్తూ వ్యవసాయశాఖ సమాచార వుద్యోగులు శాస్త్రీయవిజ్ఞానానికి సంబంధించిన పత్రికలు, ఇతర సాహిత్యం బాగా చదివి వ్యవసాయ పద్ధతులను బాగా అవగాహన చేసుకుని గ్రామీణులకు తాము నేర్చుకున్న విషయాలను బోధించాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు. ఆహారధాన్యాలకంటె ఎరువులను భారతప్రభుత్వం ఎక్కువగా దిగుమతి చేసుకోవాలని తమ అభిప్రాయం వెల్లడించారు. వ్యవసాయం గురించీ అంతా తెలిసినట్లు వుపన్యసించే వ్యవసాయశాఖ ఉద్యోగులలో చాలా మందికి అసలు వ్యవసాయం గురించిన "ఒ న మా"లుకూడా రావని చెప్పారు. 'అంతా మాకు తెలుసు'నని భావించే బదులు మన గ్రామాలలో అనుసరించే విధానాలు, అలవాట్లు మొదలైనవాటిని శాస్త్రీయదృష్టితో అర్థంచేసుకోవాలని, లేబరేటరీలలో ప్రయోగాలు చేసిన దల్లా ఆచరణలో పొలాలకు పనికొస్తుందని అనుకోరాదన్నారు. పంటలను పురుగులు నాశనం చెస్తున్నప్పుడు మందులు చల్లినా ప్రయోజనం లేదని 'శేలడం' చూస్తే మందుల్లోనే ఏదో లోపం వుండవచ్చని చెప్పారు. రసాయనిక ఎరువులు, వ్యవసాయ యంత్రాలు తగినంతగా సరఫరా చేయకుండా వాటిని గురించి ప్రచారంచేయడం తమకు నచ్చదని వివరించారు. విడిభాగాలులేని బుల్‌డోజర్లుకూడా చాలానే ఉన్నవన్నారు. విదేశీద్రవ్యం చిక్కులు ప్రస్తావిస్తూ, వ్యవసాయ అవసరాలకు ఎక్కువగా దిగుమతులు చేసుకోవాలని కోరారు. రైతులపై పన్నుల భారం విపరీతంగా పెరుగుతున్నా, రైతు నోరు మెదపటంలేదని, అది రైతుల బలహీనతగా పరిగణించడం జరుగుతోందని శ్రీ తిమ్మారెడ్డి తమ ఆందోళన వెలిబుచ్చారు. గ్రామీణ ప్రజలుకూడా ఆలోచనాశక్తి అంటూ వున్నదన్న విషయం గుర్తించి వారితో శ్రద్ధగా వ్యవహరించాలని వుద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు పృథ్వీరాజ్ అధ్యక్షతవహిస్తూ, ఈ గోష్ఠిని ఆంధ్రరాజధానిలో ఏర్పాటు చేసినందుకు భారతప్రభుత్వాన్ని అభినందించారు. కేంద్ర వ్యవసాయశాఖ ఉత్పత్తి నిపుణుడు శ్రీ ఎం. జి. కామత్ గోష్ఠి లక్ష్యం వివరించారు.

ప్రోటోటైపు పరిశ్రమ కేంద్రానికి

భగవంతరావు విజ్ఞప్తి

హైదరాబాదు, మే 15: లఘు పరిశ్రమలకు పనిముట్లు, పరికరాలు సరఫరా చేసే నిమిత్తం రాష్ట్రంలో ఒక ప్రోటోటైపు పరిశ్రమను ఏర్పాటు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు లఘు పరిశ్రమమంత్రి శ్రీ ఎ. భగవంతరావు ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ విషయమై కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషాతో వారు ఇక్కడికి వచ్చినప్పుడు చర్చించినట్లు మంత్రి తెలియజేశారు.

"రెండు ప్రోటోటైపు పరిశ్రమలు ఒకటి రాజకోటలోను, మరొక కేంద్రమును ఒక్లా (ఢిల్లీ దగ్గర) లోను విదేశీయుల సహకారంతో ఏర్పాటైనాయి. మరొక దానిని మదరాసు గిండీ పారిశ్రామిక కేంద్రంలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు" అని శ్రీ భగవంతరావు తెలియజేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి కోర్కెను భారతప్రభుత్వం మన్నించగలదని ఆశిస్తున్నామన్నారు.

జూన్ 11 న నేపాల్‌కు నెహ్రూ ప్రయాణం

ఖట్మాండూ, మే 14: నేపాల్ రాజు శ్రీ మహేంద్ర ఆహ్వానంపై ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ జూన్ 11 వ తారీకున ఖాట్మాండుకు చేరుకొంటారని నేపాల్ విదేశాంగ కార్యాలయం నేడొక ప్రకటనచేసింది. శ్రీ నెహ్రూ యిక్కడ నాలుగురోజు లుంటారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజిన్ ఆర్. బ్లాక్ (మధ్యన ఉన్నవారు) ఉపాధ్యక్షుడు శ్రీ డబ్లియు. ఎ. బి. ఇలీఫ్‌లు. మొన్న 13 న ఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు.

మూడు దశల్లో జర్మనీ పునర్మానవ్య పరిష్కారానికి పాశ్చాత్యుల పథకం

రష్యా అమెరికాల సాయుధ బలాలు పరిమితం చేయాలని ప్రతిపాదన

జినీవా, మే 14: విదేశాంగ మంత్రుల సమావేశంలో నేడు పశ్చిమదేశాలు తాము తయారుచేసిన శాంతి పథకాన్ని రష్యాకు అందజేసినవి. ఈ పథకం జర్మనీ భవితవ్యం సమస్య పరిష్కరించడానికి, ప్రాక్పశ్చిమాల సాయుధ బలాలను తగ్గించడానికి ఉద్దేశించినది.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ యీపథకాన్ని పశ్చిమ అగ్రరాజ్యాల తరఫున రష్యా విదేశాంగ మంత్రికి సమర్పించారు.

సోవియెట్ ప్రభుత్వంతో సమాధాన పడటానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాలు చాలా ప్రయత్నించినవని, "సోవియెట్ ప్రభుత్వం తదనుగుణమైన వైఖరి అవలంబించకపోవడం ఉభయ పక్షాలు సమాధానపడటానికి తగిన ప్రాతిపదికయినా లభ్యంకాకుండేటట్లు చేయగ్గనిచేయగలదని ఆశిస్తు"న్నట్లు శ్రీ హెర్టర్ చెప్పారు.

మూడు దశలు

పశ్చిమదేశాల శాంతి పథకాన్ననుసరించి మొదటిదశలో బెర్లిన్ ప్రతిపత్తిని తాత్కాలికంగా నిర్ణయించడం జరుగుతుంది. జర్మనీ తిరిగి ఏకం అయ్యేపర్యంతం బెర్లిన్ "ఏకనగరం"గా ఉంటుంది దాని రక్షణకు నాలుగు అగ్రరాజ్యాలు హామీ ఇవ్వగలవు.

రెండవ దశలో, జర్మనీ అంతటికి ఎన్నికల చట్టం రూపొందించడానికి అఖిల జర్మనీ సంఘం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ విషయమై అంగీకారం కుదరడం సాధ్యం కాని పక్షంలో తూర్పు పశ్చిమ జర్మనీలకు వేర్వేరుగా ఎన్నికల చట్టాలు రూపొందించడం అవుతుంది.

అదే సమయంలోరష్యా, అమెరికాల సాయుధ బలాలను తగ్గించడం, ఉభయ దేశాలకు చెరి 25 లక్షల మంది సైనికులకు మించి ఉండకుండా చూడడము జరుగుతుంది. ఆకస్మికదాడి నిరోధానికి తర్యవేక్షణకు ఏర్పాట్లు చేస్తారు.

మూడవదశలో జర్మనీలో అంతటా రెండున్నర సంవత్సరాలలోగా జనవాక్య నిర్ణయం ద్వారా ఎన్నికల చట్టం ఆమోదించడానికి ఏర్పాట్లు జరుగుతాయి. అఖిల జర్మనీ శాసనసభ ఎన్నుకోవడం జరుగుతుంది. ఆ శాసనసభ రాజ్యాంగ చట్టం తయారు చేస్తుంది. అఖిల జర్మనీ ప్రభుత్వం ఏర్పడుతుంది. శాంతి సంధి జరుపుకొనే బాధ్యత ఆ ప్రభుత్వం పై ఉంటుంది.

విదేశాలసేనల ఉపసంహరణ

ఈ పథకాన్ననుసరించి యూరోపులో ఒకమండలం ఏర్పాటు చేస్తారు. ఆ మండలంలోని ప్రాక్పశ్చిమ దేశాల సాయుధబలాలను పరిమితం చేస్తారు. జర్మనీతో శాంతి సంధి జరుపుకొన్న తరువాత జర్మనీనుంచి విదేశాలసేనలన్నీ ఉపసంహరించడం అవుతుంది.

అప్పుడు రష్యా, అమెరికా సైనికుల సంఖ్యను చెరి 21 లక్షలకు, తరువాత తిరిగి 17 లక్షలకు పరిమితం చేస్తారు.

ఐక్యజర్మనీ ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థలోగాని, కమ్యూనిస్టుల వార్సా సంధి సంస్థలోగాని చేరి శాంతి భద్రతకు అవసరంగా చర్యలుజరుపుతారు. ఐక్య జర్మనీ అట్లాంటిక్ సంస్థలో చేరితే ఆసంస్థ తన సేనలను అవి ఇప్పుడున్న ప్రాంతాలనుంచి తూర్పువైపుకు పంపదు.

పశ్చిమదేశాల శాంతిపథకాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ హెర్టర్ ఇలా చెప్పారు:

(2 వ పేజీ చూడుము)

దక్షిణ ఆహారమండలం విడగొట్టేందుకు ఆలోచన

కేంద్రమంత్రి థామస్ వెల్లడి: కేరళకు ఇబ్బంది కలుగబోదని హామీ

ఎర్నాకులం, మే 14: ప్రభుత్వంచే ఆహారధాన్యాల వ్యాపారం ప్రారంభమైనప్పుడు ఆహార మండలములను విడగొట్టటం అవసరం కావచ్చని కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

దక్షిణ ఆహారమండలమును విడగొట్టాలని మదరాసు ప్రభుత్వంవారు కోరిన కోర్కె కేంద్రప్రభుత్వంవారి పరిశీలనలో వుందని చెప్పారు.

దక్షిణ ఆహారమండలమును విడగొట్టినప్పటికీ కేరళకు కావలసిన ఆహారధాన్యాల సరఫరాకు ఏర్పాట్లు జరుగగలవని ఉపమంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ థామస్ వారంరోజులు విశ్రాంతి కోసం ఢిల్లీనుండి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు.

"తమవద్దవుండే మిగులు బియ్యాన్ని కేరళకు సరఫరా చేస్తామని మదరాసు వారు అంటున్నారు. అయితే వర్తకులు ధరలు పెంచి ప్రభుత్వంతో పోటీకి దిగకుండా కేరళకు రవాణాను కట్టుబాటు చేయాలని కోరుతున్నారు. వర్తకుల పోటీవలన కంట్రోలు ధరలు అమలు జరపటం కష్టమైపోతున్నది. వారి వాదం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా తాము బియ్యం సేకరించాలంటే రాష్ట్రంనుండి ఎగుమతులను కట్టుబాటు చేయాలని కోరారు." అని శ్రీ థామస్ చెప్పారు. వర్తకుల చర్యలవలన ఆహారధరలు పెరగకూడదనేదే ఈ రెండు రాష్ట్రాలవారు కోరుతున్నారు.

ఈ సంవత్సరం మే-ఆగస్టు నెలలకు కేంద్రప్రభుత్వము కేరళకు 50 వేల టన్నుల బియ్యం కేటాయించారని శ్రీ థామస్ తెలియజేశారు. ఇంగులో చౌకధర గుడికాణాలకు సరఫరా చేసేందుకుగాను వెంటనే 16 వేల టన్నులు సరఫరా చేస్తారు. కొచ్చిన్‌లోని కేంద్రజేపోనుండి 11 వేల టన్నులు, ఆంధ్రనుండి 5 వేల టన్నులు సరఫరా చేస్తారు. చౌకధర దుకాణాలద్వారా బియ్యం పంపిణీ ప్రారంభం కాగానే ధరలు తగ్గవచ్చని శ్రీ థామస్ ఆశించారు.

దక్షిణాఫ్రికాతో మళ్ళీ దౌత్య సంబంధాలు వీలుకాదు

నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 14: భారతదేశం దక్షిణ ఆఫ్రికాతో దౌత్యసంబంధాలు తిరిగి ఏర్పరుచుకొనే సావకాశంగానీ, భారతీయులపట్లా, జాతి వివక్షతపట్లా ఆ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ ఆమోదించే సావకాశంగానీ ఎంతమాత్రం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవ్వాళ ఉద్ఘాటించారు.

ఆ దేశంతో వర్తక సంబంధం పెట్టుకొనే సావకాశంకూడా లేదని శ్రీ నెహ్రూ తెలిపారు.

పత్రికల వారితో గోష్ఠిలో శ్రీ నెహ్రూ, దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్షతా విధానం అవాగరకమైనదని మళ్ళీ ఘాటుగా విమర్శించారు.

రాష్ట్రంలో వైద్యులు లేని ఆస్పత్రులు 270

హిందూపురం, మే 13: రాష్ట్రంలో 270 వైద్యశాలల్లో వైద్యులు లేరని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ మోటారు కార్మిక సంఘ వార్షికోత్సవంలో వెల్లడించారు. (స్వ. వి.)

సుద్దమళ్లవద్ద గనిలో 8 నిండుప్రాణాలు బలి

కొత్తగూడెం, మే 14: ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో ఉన్న సుద్దమళ్ళగ్రామం సమీపంలో మొన్న సుద్దరాతి గనిలో త్రవ్వకాలు సాగిస్తుండగా పైనుంచి అండవిరిగి పడినందున 8 మంది కార్మికులు ప్రాణాలు విడిచారు. చాలామందికి గాయాలు తగిలాయి. ఇప్పటికి ఏడు శవాలను బయటికితీశారు.

ఈ గ్రామంనుంచి సుద్దరాయిని సిర్పూరుకు (కాగజ్ నగర్) రవాణా చేస్తూవుంటారు.

రష్యానుండిటర్బైన్లు విద్యుత్ యంత్రాలు

నంగార్, మే 14: భారీ విద్యుత్ కర్మాగారాలు, యంత్రాలతోపాటు, సోవియట్ రష్యా, భారత ప్రజలకు బ్రహ్మాండమైన టర్బైన్లు, జనరేటర్లను సప్లయి చేస్తుందని, రష్యా దూరగర్భ, ఖనిజసంపదలశాఖ మంత్రి శ్రీ పి. వై. యాంట్రపోవ్ నేడిక్కడ సూచించారు. భాక్రాడాంవద్ద నిర్మిస్తున్న పవర్ హౌస్‌వద్ద ఈ యంత్రాలను అమరుస్తారు. 90 వేల కిలోవాట్ల విద్యుత్తు ఇందులో ఉత్పత్తి అవుతుంది. ఇలాంటి పవర్ హౌస్ ఒకటి యిదివరకే తియారైంది. ఇది రెండవది.

ఐసెన్‌హోవర్ పథకంతో ఇరాక్ తెగతెంపులు

ప్రధాని ఖాసిం ప్రకటన

బాగ్దాద్, మే 14: ఇరాక్ ప్రభుత్వం ఈ వారంలో ఐసెన్ హోవర్ పథకంతో తెగతెంపులు చేసుకొంటుందని, దురాక్రమణనుంచి రక్షించుకొనడానికి స్వశక్తిపైనే ఆధారపడుతుందని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ ఖాసిం నేటిరాత్రి ప్రకటించారు.

"కమ్యూనిస్టు దేశాలతో మైత్రి పెంపొందించడానికి కృషిచేస్తున్నాను. అదే సమయంలో మనతో స్నేహంగా ఉండాలనికోరే పశ్చిమదేశాలు అన్నిటితోకూడా మైత్రి నెరపుతున్నా" మని ప్రధాని అన్నారు.

పరిశ్రమల సమాఖ్య ఏర్పాటుచేసిన సమావేశంలో జనరల్ ఖాసిం ఇంకా ఇలా అన్నారు: "ఏ పద్ధతితో కాని దురాక్రమణకు ఒడిగట్టినదేశంతో కాని ఇరాక్ ముడిపెట్టుకొనలేదు.

"కనుకనే ఈవారం ఐసెన్‌హోవర్ పథకంతో తెగతెంపులు చేసుకొనడానికి స్వశక్తిపై ఆధారపడి మాతృభూమినిరక్షించుకొనడానికినిశ్చయించాము.

(అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ తన పథకాన్ని 1957 జనవరిలో ప్రకటించారు. దాని ననుసరించి కమ్యూనిస్టు దురాక్రమణకు గురి అయిన పశ్చిమాసియాదేశాలు కోరితే అమెరికా ఆదేశాలకు తన సాయుధ బలాలతో సహాయం చేస్తుంది.

మాతృప సంత్రిమండలంలో స్త్రీలను కూడా నియమించనున్నట్లు, అరబ్ ప్రపంచంలో ప్రభుత్వ నిర్వహణంలో మహిళలు పాల్గొనడం ఇదే మొదటిసారి అని జనరల్ ఖాసిం ప్రకటించారు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక
బుధవారం 20-5-59
60 పేజీలు: 25 నయాపైసలు
ఈ సంచికలో
కొత్త సీరియల్
అన్వేషణ
(తెలుగుభాషాసమితి బహుమతిపొందిన నవల)
రచన: పాతూరి సాంబశివరావు
మరో కొత్త ఆకర్షణ:
ఆరుద్ర గళ్లనుడికట్టు
తెలుగుభాషలోమీ కేమాత్రం పాండిత్యంఉంది? మాటలమీద మీకెంత అధికారంఉంది? అసలు మీకు తెలుగెంతవచ్చు?
మీకు మీరు పరీక్షించుకోవాలంటే ఈ నుడికట్టులు విడగొట్టండి
వారం వారం మీ కిదొ కాలక్షేపం
ఇల్లుకాగు, ఇల్లాలు (కొండముది హనుమంతరావు), విరుద్ధ మన స్తత్వం (భీమిడిపాటి జగన్నాథరావు), కల్యాణరహస్యం (వల్లంపాటి వెంకటసుబ్బయ్య), మనుగడ (కె. జయ), కీరసంకేళం (డి. ఎమ్. గర్), కథలూ, బంగారం సింగారం (బాపు బొమ్మలకథ), వనితాలోకం, సినిమా విశేషాలు, పుస్తక సమీక్ష, నక్షత్రఫలితాలు, రాజధానికబుర్లు, న్యూఢిల్లీ లేఖ, ఇంకా ఎన్నో విశేషాలు.

సమస్త జనుల ఉత్సాహమునకు
ఆనందసుధ
15 రోజులకు 8 టా. రు. 3/-
బాధపడు సహోదరీ మణులకు బుద్ధిమతి
స్త్రీల ఆనందానికి
స్త్రీసుధ
నెలకు 1 కుటం రు 4/-
శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
అన్ని మందుల షాపులలోను లభించును.

గంటల పంచాంగం

విరోధినామ సం॥ వైశాఖ శు॥ అష్టమి 1959 సం॥ మే 16 శనివారం శు॥ అష్టమి 13-25 మఘ 24-1 వర్జ్యం 11-57 ల 13-38 వ.

శుద్ధ నవమి మే 17 ఆదివారం ఆ॥ నవమి 12-25 పూ॥ 23-25 వర్జ్యం 7-49 ల 9-23 వ.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపబడు
నరవరచి యప్రియమగు నవి మనము సైరింపకుండుటయే సుమీ సీయమనియే
కరచాయలను పరమదరి పథముల కెల్లన్
(మహాభారతము)

విరోధినామ సం॥ వైశాఖ శు॥ అష్టమి
శనివారం

ఒరిస్సా వ్యవహారం

మొన్న ఢిల్లీలో జరిగిన రహస్య సమావేశంలో అఖిల భారత కాంగ్రెస్‌సంఘం ఒరిస్సా రాజకీయాల అస్థిర పరిస్థితిని సాకల్యంగా పరిశీలించి ఒక నిర్ణయానికి రాగలిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ - గణతంత్ర పరిషత్తుల మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు చేసేందుకు వీలుగా పరిషత్తుతో తుది సమాలోచనలు సాగించవలసిందని కేంద్ర పార్లమెంటరీ బోర్డును ఆదేశించింది. ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌కు, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సింగ్ దేవ్‌కు మధ్య జరగవలసిన మంతనాలన్నీ జరిగేవున్నవి కాబట్టీ, ఉభయ పక్షాలలోనూ సుముఖ భావమే వ్యక్తమవుతున్నది కాబట్టీ, పార్లమెంటరీ బోర్డు జరిపే సమాలోచనలు కార్యరూపం ధరించడానికి ఇక వీమంత వ్యవధిపట్టదనే ఆశించవచ్చు.

నూట నాలుగైమంది సభ్యులు గల రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌బలం అప్పుడప్పుడు చేయతూపచ్చిన జార్‌ఖండ్ పక్ష సభ్యులను కూడా కలుపుకొని బొటాబొటిగా 70 మాత్రమే అయినందువల్ల అడుగడుగునా మెహతాబ్ మంత్రివర్గం అవాంతరాలను ఎదుర్కొనవలసి వస్తున్నది. దినదినగండంగా కాలక్షేపం చేయవలసి వస్తే ఏ ప్రభుత్వమూ ఏ నిర్మాణ కార్యకలాపం విషయంలోనూ శ్రద్ధగా, ధైర్యంగా పనిచేసే అవకాశం వుండదు. అందుచేత నిర్మాణ కార్యక్రమమే కుంటుపడిపోయే ప్రమాదం వున్నది. ఈ పరిస్థితిని ఏవిధంగానైనా అరికట్టవలసిన బాధ్యత రాష్ట్ర నాయకులమీద వున్న మాట వాస్తవం. ఇప్పుడు మిశ్రమ మంత్రివర్గ స్థాపన ప్రయత్నాలు ఈ సమస్యా జరుగుతున్నవే అయితే తప్పక హర్షించవలసిందే.

రాష్ట్రపరిపాలనలో అస్థిమితపరిస్థితి మొన్న ఫిబ్రవరిఆఖరునముని సింత్ ఎన్నికల బిల్లుపై 8 వోట్ల తేడాతో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడంతో మరీకుదుపు మించిందని చెదురు వోటుద్వారా సంభవించిన అపోటమిని అవిశ్వాస ప్రకటనగా పరిగణించవలసిన పనిలేదని ముఖ్యమంత్రి [illegible] యత్నించారు. అయినప్పటికీ [illegible] ప్యత్ కార్యక్రమం [illegible] గా, పర్యటనంగా కొనసాగడం అవసరమని భావించి అస్పష్టనుంచే గణతంత్ర నాయకులతో మాంతనాలు ప్రారంభించారు. [illegible] ఇప్పటికే [illegible] కాబోతున్నవి.

శ్రేయోరాజ్యనిర్మాణ ధ్యేయంతో ఒక పవిత్రవిధానానికి కట్టుబడి పనిచేయవలసిన కాంగ్రెస్ ఈవిధంగా జమీందారులు మొదలైన ప్రతీపశక్తులతో పొత్తు కుదుర్చుకోవడం కాంగ్రెస్ ఆత్మాభిమానానికీ, ప్రతిష్ఠకు దెబ్బ అని పలువురు సభ్యులు జాతీయ కాంగ్రెస్ సంఘ సమావేశంలో తీవ్రంగా విమర్శించారు. ఇది కాంగ్రెస్‌కు పెద్ద విపత్తనికూడా కొందరు ఆక్షేపించారు; దేశంలో ప్రతీపశక్తులు విశృంఖలంగా ప్రవర్తిస్తున్న ఈ సమయంలో ఇలాంటి కలయిక అతిప్రమాదభరితమైనదని మరికొందరు అభ్యంతరం చెప్పారు.

ఈ అభ్యంతరాలన్నీ కేవలం అర్థంలేనివని చెప్పడం సాహసమే అవుతుంది. పొత్తుకుదుర్చుకొని మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచదలచుకొనకపోతే, రాష్ట్ర శాసనసభను రద్దుచేసి గవర్నర్ పాలన ఏర్పాటుచేయడమే శరణ్యమవుతుంది. దాదాపు ఏడాదిక్రితం ఇదేలాంటి ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు గవర్నర్ సంప్రతింపులు జరిపి ప్రతిపక్షాలలో ఏ ఒకదానికీ ప్రభుత్వం ఏర్పరచే శక్తిగాని, స్థోమతుగాని లేదని నిర్ణయించారు. అందుచేత తిరిగి ఎన్నికలు జరపడం ఒక్కటే మార్గం; అయితే, నిర్మాణ కార్యకలాపంలో నిమగ్నులుకావలసిన ప్రజలపై ఈసమయంలో ఎన్నికలు తెచ్చిపెట్టడం అంత వివేకమనిపించుకోదు.

మిశ్రమ ప్రభుత్వం ఏర్పడినట్లయితే, కాంగ్రెస్ ఆశయాలకు కట్టుబడే పనిచేస్తామని గణతంత్రపరిషత్తునాయకులు మాట ఇచ్చారని తెలుస్తున్నది. నిన్న విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ వివరించినట్లు కాంగ్రెస్ కార్యక్రమాలను, లక్ష్యాలను తదితర జాతీయ అంతర్జాతీయ విధానాలను పరిషత్తు పూర్తిగా ఆమోదిస్తుంటే మిశ్రమప్రభుత్వ స్థాపనకు సంకోచించవలసిన పని లేదు. ఒకవేళ మంత్రివర్గంలో చేరినతర్వాత ఏ చిక్కులైనా తెచ్చిపెట్టి ప్రతిష్టంభన కలిగిస్తే తగినచర్యలు అప్పుడే తీసుకోవచ్చు. ఈలోపుగా మిశ్రమ ప్రభుత్వ ప్రయోగం చేసి చూడడంలో తప్పేమీలేదు.

మాస్కో, మే 14: సోవియట్ సైన్యాలు, ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రవేశించాయన్న లండన్ పత్రికావార్తను సోవియట్ వార్తాసంస్థ టాస్, నేడు అధికారపూర్వకంగా ఖండించింది.

5 లక్షలు విరాళం లభిస్తేనే వరంగల్లుకు వైద్యకళాశాల

జులైలోగా వసూలు పూర్తి కావాలని కళాశాల సంఘానికి ప్రభుత్వాదేశం

వరంగల్లు, మే 14: ప్రజల విరాళంగా కచ్చితంగా రు 5 లక్షలు వసూలు చేస్తేనేతప్ప జూలై మొదటి తేదీనుంచీ వరంగల్లులో "తెలంగాణా ప్రాంతీయ వైద్యకళాశాలను" ప్రారంభించడానికి వీలులేదని కళాశాల స్థాపక సంఘానికి రాష్ట్రప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కళాశాల స్థాపకసంఘం ఇంతవరకూ సుమారు రు 3 లక్షలు వసూలు చేసిందట వరంగల్లుజిల్లాకు మాత్రమేకాక తెలంగాణాలోని ఇతరజిల్లాలకుకూడా యీ కళాశాల ఉపయోగపడుతుంది. అయితే ఇతరజిల్లాలనుంచి ఇంతవరకూ దమ్మిడీ అయినా కళాశాల ఏర్పాటునిధికి సమకూరలేదట. ఖమ్మంమెట్లు పురపాలక సంఘం రు 25 వేలూ, వరంగల్లు పురపాలకసంఘం రు 15 వేలూ విరాళంగా ఇవ్వడానికి సమ్మతించినవి. స్థానిక సంస్థలు ఇట్లా విరాళాలు ఇచ్చేపద్ధతికి ప్రభుత్వం సమ్మతించలేదు. అందువల్ల వరంగల్లు జిల్లాబోర్డుమంచి ఆశించిన రు 1 లక్ష విరాళం మొదట్లోనే ఎగిరిపోయింది.

మొదటి సంవత్సరం కోర్సు పూర్తి అయ్యేలోగా మిగతా రెండు లక్షల విరాళం సేకరించగలమనీ, కళాశాలను ప్రారంభించటానికి రు 2 లక్షల విరాళం కొరత అడ్డురాదని రాష్ట్రప్రభుత్వానికి నచ్చచెప్పి, సమ్మతింపచేయడానికి స్థాపక సంఘంలో గౌరవ సభ్యులుగా వున్న శాసనసభ్యులను రాయబారం పంపించాలని డాక్టరు టి. ఎస్. మూర్తి చేసిన సూచనమన్నిస్తూ కళాశాల స్థాపక సంఘ సర్వసభ్యసమావేశంలో నిర్ణయం చేస్తారని తెలిసింది. (స్వ. వి.)

మోటారుకారుతో కలకత్తా మెయిల్ డీ

విజయవాడవద్ద ప్రమాదం: 10 మందికి గాయాలు

విజయవాడ, మే 14: మదరాసు వెళ్తున్న కలకత్తామెయిలు, మోటారు కారు వెనుకభాగానికి తగలడంవల్ల కారులోని పదిమందికి నిన్నరాత్రి దెబ్బలు తగిలినవి. విజయవాడ సివార్లలోని లెవెల్ క్రాసింగ్‌ను మోటారు కారు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ పదిమంది ఒక పెళ్ళికి వెళ్తున్నారట. దెబ్బలు తగిలినవారికి ప్రథమచికిత్సచేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు చేర్చారు.

ఇప్పిరాళ్లలో అగ్నిప్రమాదం

హైదరాబాదు, మే 15: కడపజిల్లా ఇప్పిరాళ్ల గ్రామంలో మే 10 తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి గ్రామంలోని 114 గుడిసెలు తగలడిపోయినట్లు తెలుస్తోంది. నష్టం రు 50 వేల వరకు వుంటుందని అంచనా.

చెయ్యేరులో మశూచి

చెయ్యేరు, మే 12: తూర్పుగోదావరి జిల్లా చెయ్యేరు గ్రామంలో ఈ నెలలో 12 గురికి మశూచి వ్యాధి సోకింది. అయిదుగురు మరణించారు. ఆరోగ్యశాఖ ఉద్యోగులు వ్యాధి నిరోధక కట్టుబాట్లు చేస్తున్నారు.

పంచాయతీఎన్నికలో కొట్లాట

కాంగ్రెస్ వారికి గాయాలు

హైదరాబాదు, మే 14: పంచాయతీఎన్నిక ప్రచారం నల్గొండజిల్లాలోయపల్లి గ్రామంలో మే 7 వ తేదీ రాత్రికృతియాపందాల్చిగుస్సంఘటన ఫలితంగా ఆరుగురు కాంగ్రెసు వారికి గాయాలు తగిలాయి. పోలీసులు ఆరుగురికి పైగా కమ్యూనిస్టులను అరెస్టు చేసి దరిమిలా జామీనుమీద వదిలారు.

ఆరోజు రాత్రి 40 మంది కోదూరు కాంగ్రెసు వారు అంబటి నూరిరెడ్డి నాయకత్వమున ఎన్నికసభ జరిపేందుకు ఊరేగింపుగా లోయపల్లి వెళ్ళినట్లు కమ్యూనిస్టులూహించి శ్రీ పెసరవిచ్చి రెడ్డి నాయకత్వమున వంద మందితో ఒక ఊరేగింపు ప్రారంభించినట్లు తెలుస్తోంది.

అధికారులకు అందిన నివేదికలను బట్టి ఈ రెండు ఊరేగింపులు ముఖాముఖి అయినట్లు కొంత మంది కమ్యూనిస్టులు రాళ్లు విసిరి కాంగ్రెసు వారి పెట్రోమాక్సు లైటు అద్దములను పగులకొట్టినట్లు తెలుస్తోంది. కాంగ్రెసు వారు ప్రమాదాన్ని గ్రహించి సభను విరమింపకొని వారి గ్రామానికి తిరిగి వెళ్ళిపోతూవుండగా రాళ్ళు రువ్వినందున గంగిరెడ్డి పతిరెడ్డి మరో అయిదుగురు గాయపడ్డారు.

ఈ సమాచారం తెలియగానే పోలీసులు వెళ్ళి దర్యాప్తుచేసి కమ్యూనిస్టు నాయకుడు పెపర పిచ్చిరెడ్డినీ మరో అయిదుగురినీ అరెస్టుచేసి ఛార్జిషీటు దాఖలుచేసే వరకు జామీనుమీద విడుదల చేశారు. పంచాయతీ ఎన్నిక మే 11 తేదీన ప్రశాంతంగా జరిగిపోయింది.

బజరంగ్ జ్యూట్‌మిల్లు కార్మికుల సమ్మె

హైదరాబాదు, మే 14: గుంటూరులోని బజరంగ్ జూట్‌మిల్లు కార్మికులు 1500 మంది మే 11 వ తేదీనుండి సమ్మెచేస్తున్నారు. మజూరీలు పెంచాలనీ, ఇతరసౌకర్యాలు కల్పించాలనీ కార్మికులు కోరారు.

ఆక్ట్రాయి పన్ను విధింపు

జవుళి సంఘాల కార్యదర్శి విమర్శ

హైదరాబాదు, మే 13: "అమల్లో వున్న పన్నులను కట్టదిట్టంగా వసూలుచేసి నగరాభివృద్ధి కార్యక్రమానికి పూనుకోవడం మంచిది అసమర్థంగా ప్రతిరోజూ అధికపన్నులను విధించడం వల్ల అవినీతిని ప్రోత్సహించడం తప్ప నగరపాలక సంఘం వారి ఆశయాలు ఏమీ ఈడేరవు" అని ఆంధ్రప్రదేశ్ జవుళిసంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జాబూరి వీరేశలింగం నికింద్రా బాగునుండి నిన్న ప్రకటన చేస్తూ అన్నారు.

ఆక్ట్రాయి సమానా షెడ్యూలును అమలుజరిపి జంటనగరాలలోఆక్ట్రాయి పన్ను వసూలుచేసే విషయం హైదరాబాదు నగరపాలక సంఘం ఈమధ్య పరిశీలించింది. దీన్ని పురస్కరించుకొని శ్రీ వీరేశలింగం ఈ ప్రకటన చేశారు.

శ్రీ వీరేశలింగం తమ ప్రకటనలో ఇంకా ఇల్లా అన్నారు: "షమారు ఒక దశాబ్దపు సంవత్సరములనుండి ఆక్ట్రాయి సమానా షెడ్యూలును అమలు జరపటం విషయంలో తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో యావదాంధ్రంలోని వర్తకులు హర్తాళ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే అయినా ఇంతవరకు ఆ తిలపు నగరపాలక సంఘ సభ్యులకు పోకపోవడం శోచనీయమైన విషయం. ఈ పన్ను విధింపువల్ల నగరంలోని వాణిజ్య వర్గాలకు తీరని నష్టం కలుగుతుంది. దినదినాభివృద్ధి చెందుతున్న నగర వ్యాపారము తుణించడం తప్ప ఈ పన్ను నగరాభివృద్ధికి ఏవిధంగాను తోడ్పడదు."

"ఈ పన్ను విధింపువల్ల వచ్చే అనర్థాలు, సాధక బాధకాలు తెలుసుకోదగిన నగరపాలక సంఘసభ్యులు లేకపోలేదు. తెలిసికూడా ఈ విషయంలో వర్తకసంఘాలు పంపిన విజ్ఞప్తిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఆ విజ్ఞప్తిలో కోరినట్లు సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులకు అవకాశం కల్పించబడలేదు."

"ప్రస్తుతం నగరపాలక సంఘం బడ్జెటును పరిశీలిస్తే పన్నులు అధికం చేయవలసిన అవసరం ఎంత మాత్రం కనబడదు. అధికపన్నులవల్ల ఇప్పటికే ఈ సంవత్సరం షమారు నలభైలక్షలరూపాయలభారం ప్రజలపై అధికంగా పడింది. ఈ విషయం బడ్జెటును గుర్తించిన ప్రతివారికీ సులభంగా అవగాహన అవుతుంది. సమర్థవంతంగా అమల్లోవున్న పన్నులు వసూలుకు వుద్యమించి పురాభివృద్ధినికోరడం మంచిది. కాని అసమర్థంగా ప్రవర్తించి అధికపన్నులు విధించడంవల్ల అవినీతిని ప్రోత్సహించడంతప్ప దానివల్ల నగరపాలకసంఘం యొక్క ఆశయాలు ఈడేరవు"

హాస్యనటశేఖరునికి గజారోహణగౌరవం

శతాధిక చలన చిత్రాలలో నటన పూర్తిచేసిన రేలంగికి సినీ పత్రికా రచయితల సన్మానం

మద్రాసు, మే 14: సుప్రసిద్ధ హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట రామయ్య నూరు చిత్రాలలో నటించడం పూర్తి అయిన సందర్భంగా తెలుగు ఫిలిం పత్రికా రచయితల సంఘం వారు నిన్న సాయంత్రం ఆయనను ఘనంగా సన్మానించారు.

నటుడు, దర్శకుడు అయిన చిత్తూరు వి. నాగయ్య అధ్యక్షతన వాణీమహాల్లో జరిగిన ఈ సభకు చలనచిత్ర దర్శకులూ నటులూ, నిర్మాతలూ, పలువురు పురప్రముఖులూ వచ్చి శ్రీ రేలంగిని అభినందించి, ఆయన ఇంకా అనేకచిత్రాలలో నటించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

సన్మానసభకు ముందు శ్రీ రేలంగి ఇంటివద్దనుండి జయధ్వానాలతో మేళతాళాలతో, త్యాగరాయనగరం ముఖ్య వీధులలో ఏనుగుపై ఊరేగించారు. దారిపొడుగునా అనేకచోట్ల చలనచిత్ర కొరులు పుష్పహారాలువేసి గౌరవించారు. వాణీమహాల్ వద్ద, ఫిలిం జర్నలిస్టు సంఘం అధ్యక్షులు శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు, చలనచిత్ర నటులూ పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రార్థనతో సభ ఆరంభమైంది.

అధ్యక్షులు శ్రీ నాగయ్య ఉపన్యసిస్తూ ఒక గొప్ప తెలుగునటుడికి మద్రాసులో సన్మానం జరగడం - ముఖ్యంగా అది సినిమా పత్రికారచయితలుజరపడం తెలుగు చలనచిత్ర చరిత్రలో ఇదే తొలిసారి అనీ, ఈ సన్మానం నటులోక మంతటికీ చెందుతుందనీ అన్నారు. తరువాత, ఫిలిం పత్రికా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ మహతి, శ్రీ బి. వి. నరసింహారావు రేలంగికి పుష్పహారాలూ, పుష్పగుచ్ఛాలూ సమర్పించారు. శ్రీ నాగయ్య పట్టుశాలువ కప్పి, సంఘం తరఫున నటరాజ విగ్రహాన్ని, కర్నల్ శాస్త్రిగారి కొనుగా మరో పట్టుశాలువనూ, సీతారాముల పటాన్ని ఇచ్చి సత్కరించారు.

హాస్యానికి ప్రాముఖ్యం

శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు సన్మానపత్రం సమర్పిస్తూ వికటకవిత్వంలో తెనాలిరామలింగనికిగల స్థానం ఎలాటిదో, తెలుగు సినిమారంగంలో రేలంగిస్థానం అంతటిదనీ, ఆయన తన అసమానహాస్యనటనాప్రతిభతో ఆబాలగోపాలాన్నీ 'తనవారు' చేసుకొన్నాడనీ అన్నారు. రేలంగి నటించిన నూరు తెలుగుచిత్రాలు, పది తమిళచిత్రాల (మరొకటి హిందీ) పేర్లుచెప్పి ఆయన పాల్గొన్న నూరవ తెలుగు చిత్రం (రెచుక్క-పగటిచుక్క) ఈరోజునే విడుదల అవుతున్నదన్నారు.

తరువాత శ్రీయుతులు వార్ల వెంకటేశ్వరరావు, బి. ఎన్. రెడ్డి, ఎస్. వి. రంగారావు, పెద్దాడ రామస్వామి, ముదిగొండ లింగమూర్తి, సదాశివ బ్రహ్మం, పి. పుల్లయ్య, కె. వి. ఎస్. శర్మ, హాస్యనటుల తరఫున పేకేటి శివరాం ప్రభృతులంతా ప్రసంగిస్తూ, రేలంగినటనా ప్రాభవాన్నీ, వ్యక్తిగా ఆయన సౌజన్యాన్నీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి విరాళమిచ్చి ఆయన చూపిన ఔదార్యాన్నీ ప్రశంసించారు. సినిమాలో హాస్యానికి విశిష్ట స్థానాన్ని గడించి పెట్టారన్నారు.

పాఠశాలకు విరాళం

అనంతరం, శ్రీరేలంగి వెంకటరామయ్య సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ తన కృషి రాణించడానికీ, సాటినటులు, దర్శకులు రచయితలు మొదలగు వారందరి సహాయ సహకారాలే కారణమనీ, ప్రేక్షకుల మిత్రులఆదరాభిమానాలతో తామింకా అనేక చిత్రాలలో నటించాలనే ఆశిస్తున్నారనీ అన్నారు. ముఖ్యంగా తమ అభివృద్ధికి తోడ్పడిన దర్శకులు శ్రీ యుతులు సి. పుల్లయ్య, కె. వి. రెడ్డి, బి. ఎ. సుబ్బారావు ఎల్. వి. ప్రసాద్ ప్రభృతులందరికీ తాను సర్వదా కృతజ్ఞుడనన్నారు. ఈ సందర్భంలోనే త్యాగరాజనగరంలో కేసరీ తెలుగు పాఠశాలలో ఒక తరగతి నిర్మాణానికి విరాళం ఇవ్వదలచినట్లు ఆయన ప్రకటించారు.

తరువాత దక్షిణ భారత నైపథ్య సంఘంవారు, శ్రీ మల్లాది సత్యన్నారాయణ వ్రాసిన 'పరువుకోసం' అనే నాటికను ప్రదర్శించారు. శ్రీ గౌతమ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎమ్. బి. బి. ఎస్. చివరి సంవత్సర పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 12: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన 1959 ఏప్రిల్ మే లో జరిగిన ఎమ్. బి.బి.ఎస్. చివరి సంవత్సరం పరీక్షలలో ఈ కింది విద్యార్థులు కృతార్థులైనారు.

మొదటి పార్ట్

ఆప్తల్మాలజీ, ఇ.ఎన్.టి. డెంటిస్ట్రీ: 360 361 362 363 364 365 366 368 369 370 371 372 373 374 375 376 377 378 379 380 381 382 425 426 427 428 429 430 431 432 433 434 435 436 437 438 439 440 441 442 443 444 445 446 447 448 449 450 451 452 454 455 456 457 458 459 460.

మొదటిపార్టు ఆప్తల్మాలజీ, ఇ.ఎన్.టి. వ్యాధుల శాస్త్రాలు, ప్రివెంటివ్ మెడిసిన్, సోషల్ మెడిసిన్ లేదా ఫారెన్సిక్ మెడిసిన్‌లో కృతార్థులు: 383 410 411 412 462 463 464 506 507 508 509 510 511 512 513.

ఆప్తల్మాలజీ, ఇ.ఎన్. టి. వ్యాధుల నివారణ శాస్త్రాలలో మాత్రమే కృతార్థులు: 461.

ప్రివెంటివ్ మెడిసిన్‌లో మాత్రమే కృతార్థులు: 384.

ఫారెన్సిక్ మెడిసిన్‌లో మాత్రమే కృతార్థులు: 413 505.

రెండవ పార్టు

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి: 385 386 387 389 టు 392 394 398 400 401 405 టు 409 411 414 టు 424 465 టు 469 471 477 479 480 481 483 487 489టు491 493టు497 500 501 502 506 509 514 515 516 519 టు 525 527 528 529 531 532 534 టు 537 539.

మెడిసిన్‌లో కృతార్థులు: 388 393 395 396 397 403 464 466 470 476 486 499 507 511 512.

సర్జరీలో కృతార్థులు: 383 388 393 402 403 404 462 463 470 472 474 475 478 482 484 488 492 498 503 504 511 513 518.

ఆబ్స్టెట్రిక్స్-జైనికాలజీలో కృతార్థులు: 383 395 396 399 402 404 462 473 టు 476 478 482 484 485 486 492 498 499 504 512 513 530 538.

నిజామాబాదు బీడీమజ్దూర్ సంఘం

హైదరాబాదు, మే 11. గతవారం నిజామాబాదులో జరిగిన బీడీ కార్మికుల సంఘం సమావేశంలో శ్రీ కె. అనంతరెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు ఎ. ఎస్. సిద్దిక్, యం. ఎ. సత్తార్ [illegible] ఉపాధ్యక్షులుగా, శ్రీ [illegible] ప్రధాన కార్యదర్శులనెన్నుకొన్నారు. ముగ్గురు సంయుక్త కార్యదర్శులను ముగ్గురు సంఘాలక కార్యవర్గాలను, 40 మందితో కార్యవర్గమును కూడా ఎన్నుకున్నారు.

శ్రీ ఆనందరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రథమ వార్షిక మహాసభను రాష్ట్ర మజ్దూర్ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. డి ప్రారంభించారు. సమావేశానికి 1:0 మంది ప్రతినిధులు 1500 ప్రేక్షకులు వచ్చారు.

బీడీ కార్యాలయాలలో పనిచేసే ఆడ కూలీలకు ప్రసూతి సౌకర్యాలు కల్పించాలనీ, స్థానిక పోలీసుల జబ్బుదస్తీని అరికట్టాలనీ, నిజామాబాదు జిల్లాలో దొంగ గుడుకొంపాలు నిర్వహించే యత్నాలనీ కోరుతూ తీర్మానాలు ఆమోదించారు.

కూర్చడానికి ఏర్పాట్లు జరిగాయి గనుక, అటవీ అభివృద్ధి పథకాలను వేగంగా అమలు జరపడానికి యిక కృషి జరగాలన్నారు.

తృతీయ ప్రణాళికలో అడవుల అభివృద్ధికోసం తలపెట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు.

అటవీ పోషక సిబ్బంది శిక్షణకు అత్యంత ప్రాధాన్యం యివ్వబడుతోందనీ, ప్రస్తుతం వివిధ కళాశాలలో 80 మంది అధికారులకు 160 మంది రేంజర్లకు సాలీనా శిక్షణ యివ్వబడుతోందనీ, డాక్టర్ దేశముఖ్ చెప్పారు. ఈ సంస్థలలో అవసరమైతే యింకా ఎక్కువ మందిని చేర్చుకోడానికి ఏర్పాట్లు జరగగలవన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యప్రసంగకర్త గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

బి. వి. ఎస్‌సి. పరీక్షా ఫలితాలు

తిరుపతి, మే 13: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన 1959 ఏప్రిల్‌లో జరిగిన బి. వి. ఎస్‌సి. డిగ్రీ పరీక్షలలో యీ క్రింది విద్యార్థులు కృతార్థులైనారు.

బి. వి. ఎస్‌సి. డిగ్రీ పరీక్ష

ప్రిలిమినరీ

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి: 2 3 8 టు 10 12 14 15 20 టు 22 25 26 30 32 36 టు 38 40 46 టు 50 53 టు 55 59 62 64 టు 68 74 76 77.

అనాటమీ 1 లో కృతార్థులు: 1 6 7 17 టు 19 24 27 28 31 34 35 39 41 42 44 45 51 52 55 60 63 75 79 81 82 85.

బయోకెమిస్ట్రీతో సహా ఫిజియాలజీలో కృతార్థులు:-1 4 16 18 24 27 35 39 41 44 45 51 57 71 73 78 79 81 82 86 టు 89.

అనాటమీ మొదలయినవాటిలో కృతార్థులు:-4 6 7 17 19 23 28 29 31 34 42 52 56 టు 58 60 63 69 71 73 75.

72 80 నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

రెండవ సంవత్సరం

మొదటి తరగతి: ఎవరు కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి: 90 92 93 94 97 104 107 టు 111 113 116 117 123 126 135 137 139 141 145 టు 148 151 153 155 157.

అనాటమీ2లో కృతార్థులు: 91 95 98 101 టు 103 105 106 112 114 120 121 123 టు 125 129 టు 131 133 134 136 138 142 150 152 156 163 టు 165.

ఫిజియాలజీ తదితర విభాగాలలో కృతార్థులు: 98 103 105 106 113 118 119 124 125 129 టు 131 133 134 136 138 140 149 150 158 160 టు 162 166 167.

హిస్టాలజీలో కృతార్థులు: 91 94 99 టు 101 105 112 114 115 118 121 127 టు 129 132 134 136 138 140 148 149 150 154 174.

పాథాలజీ తదితర విభాగాలలో కృతార్థులు: 91 99 103 120 121 125 131 133 140 160 టు 162 163 టు 173.

మూడవ సంవత్సరం

మొదటి తరగతి: 189.

రెండవ తరగతి: 175 177 178 180 182 183 187 190 196 198 199 202 210.

ఫారన్సిక్ మెడిసిన్ తదితర పాఠ్యాంశాలలో కృతార్థులు: 184 194 195 197 200 201 203 204 207 209 211 217 టు 219.

క్లినికల్ మెడిసిన్ తదితర పాఠ్యాంశాలలో: 184 186 188 191 టు 193 201 202 203 204 206 209 211 212 215 టు 218.

ఫార్మకాలజీ తదితర పాఠ్యాంశాలలో కృతార్థులు:-176 186 188 191 193 194 197 201 203 టు 206 209 208 209 211 212 215 218.

న్యూట్రిషన్, డయిరీ సైన్సులలో కృతార్థులు:-184 186 188 193 197 200 206 207 212 215 216 219.

జర్మనీ సమస్యా పరిష్కార పథకం

(1 వ పేజి తరువాయి)

"జర్మనీ విభజన మూలంగా ఏర్పడిన సమస్యల్లో బెర్లిన్ సమస్య ఒకభాగం. జర్మనీ సమస్య పరిష్కరించితే బెర్లిన్ సమస్య ఉండదు. అప్పుడు బెర్లిన్ జర్మనీ రాజధాని నగరం అవుతుంది.

"జర్మనీ సమస్య పరిష్కరించనిదే యూరోపు ఖండపు సమస్య పరిష్కరించడం సాధ్యంకాదు. ప్రపంచ ప్రజలను వేధిస్తున్న సమస్యలలో ఒకటి జర్మనీ సమస్య.

1955 సమావేశం తరువాత ప్రాంతీయ సమస్యల మధ్య ఈ సమస్య విషయంలోగాని మరి ఏ ఇతర సమస్యల విషయంలోగాని అంగీకారం కుదరలేదు. నిరాయుధీకరణం విషయంలోను యూరోపులోను ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను ఏర్పడిన ఇతర విపత్కరమైన పరిస్థితులలోను పరిష్కార మార్గాలు అన్వేషించే ప్రయత్నాలు ఫలించలేదు." ఇలాంటి పరిస్థితులలో 1958 నవంబరులో మాంగే ప్రధాని తిరుగులాటు ఒకటని శ్రీ హెర్టర్ అన్నారు.

"తూర్పు యూరోపులోని ప్రజలకు [illegible] నిర్మాణం చేయించుకొనే స్వేచ్ఛ లేదని మాంగే సంఘటనతో స్పష్టమవుతుందని కూడా ఆయన చెప్పారు.

నేటి సమావేశానికి ముందు విదేశాంగమంత్రి శ్రీ మాక్ మిలన్ కెనడీ మర్యాదకు కూడా హాజరైనారు. ఆయన అధ్యక్షత్వంలోనే నిన్నటి సమావేశంలో పాల్గొనలేదు. విదేశాంగ మంత్రులు ఇప్పటికే వారాలుగా సమావేశాలుగా చర్చలు సాగిస్తున్నారు. ఇరువురు జనరల్ ప్రతినిధులుకూడా సమావేశాలుగా ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

మిక్కీ మౌసూ, మిత్రులూ ★ వాల్ డిసి



నల్గొండ పట్టణానికి కంగాల్ నదినుండి మంచినీటి సప్లై

రు 15 లక్షలు ఖర్చుతో పథకం అమలుకు ప్రభుత్వం మంజూరు

హైదరాబాదు, మే 14: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నల్గొండపట్టణమునకు 15 లక్షల రూపాయలు అయ్యే నీటి సరఫరా పథకమును మంజూరు చేశారు.

నల్గొండలో ఇంజనీరు శ్రీ కిషన్ రావు ఈ విషయాన్ని వెల్లడించి ఈ సందర్భంలో త్వరలోనే పని ప్రారంభం కానున్నదని తెలిపినట్లు తెలిపారు.

నల్గొండకు ఆరుమైళ్ళ దూరంలో వున్న కంగాల్ నదినుండి నదిగర్భంలో వడపోత గాలరీ, పంపింగ్ విధానం ద్వారా పట్టణానికి నీరు సరఫరా చేస్తారు.

"స్థానిక అభివృద్ధి పనులనిమిత్తం 1958-59 లో కేటాయించిన మొత్తం అంతా ఖర్చు అయింది. ఈ సంవత్సరం రు 214 వేలు కేటాయించారు. ఈ మొత్తమును మంచినీళ్ళపథకపు నిర్మాణానికి వినియోగిస్తారు.

నల్గొండ [illegible] నీటి [illegible] గ్రామాలు [illegible] కార్యక్రమం [illegible]

నల్గొండ [illegible] 86,000 [illegible]

లలో రోడ్లకు తారు వేస్తున్నారు రు 42 వేలతో నల్గొండలో పురమందిరము నొకదానిని నిర్మిస్తున్నారు. ముఖ్యమంత్రి ఈ మందిరమునకు శంకుస్థాపన చేశారు. రు 40 వేల ఖర్చుతో నల్గొండ - కటంగీర్ రోడ్డుకు కంకర వేయుటకు పూను

శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి, M. L. A.,

ప్రముఖ మైకా గనియజమాని శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి M. L. A. (ఆంధ్రప్రదేశ్) గారు మైకా వ్యాపార నిమిత్తం ప్రపంచ పర్యటనకు మద్రాసు మీనంబాకం విమానాశ్రయంనుంచి 11-5-59 తేదీన బయలు దేరిన సందర్భంలో శ్రీ A. C. సుబ్బారెడ్డి M. L. A., ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చేయిర్మెన్ల ఛేంబర్ ప్రెసిడెంటుగారు, దక్షిణ భారత గని యజమానుల సంఘం తరపున శ్రీయుతులు దువ్వూరు జయరామరెడ్డి, మూరంరెడ్డి రమణారెడ్డిగార్లు, అనేకమంది బంధుమిత్రులు ఘనమైన వీడ్కోలు యిచ్చిరి. వారి పర్యటనవల్ల మైకా వ్యాపారం అభివృద్ధి చెంది విదేశమారక సౌలభ్యానికి దోహదం కాగలదు.



